# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 102 | వరంగల్ | మంగళవారం, 30 డిసెంబర్ 2025 | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745


# నేడు ముక్కోటి ఏకాదశి



## ఉత్తర ద్వార దర్శనం పుణ్యఫలం



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండలం పుణ్యక్షేత్రమైన మరో భద్రాదిగా విరిజిల్లుతున్న ఆలయంలో ఒకటి వల్మీడీ గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వారం నుంచి స్వామివారిని దర్శించే భాగ్యము ఏర్పాటు చేశారు. భక్తులు సుదూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు.హిందూ సంప్రదాయంలో పవిత్రమైన రోజుల్లో వైకుంఠ ఏకాదశి ఒకటి. దీనినే ముక్కోటి ఏకాదశి అని కూడా అంటారు. ఈ ఏకాదశి రోజున వైకుంఠ వాసుడైన శ్రీమహావిష్ణువు స్వామివారిని దర్శించుకుంటే జన్మ జన్మల పాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈరోజున ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు ఎంతో ఓపికతో వేచి ఉంటారు. అయితే ఈ ఉత్తర ద్వార దర్శనం వెనుక అంతరార్థం, ఎలా చేస్తే ఆదేవదేవుని అనుగ్రహం ఉంటుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం.ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైన వైకుంఠ ఏకాదశి నెల 30వ తేదీన మంగళవారం ఆలయంలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు . ఈ ఏకాదశి శ్రీమహావిష్ణువుకు ఎంతో విశిష్టమైనది. ఈ ఏకాదశి రోజు ఉత్తర ద్వార దర్శనం చేయడం వల్ల మోక్షం లభిస్తుందని భక్తుల నమ్మకం.

**ప్రచార లోపం లో నిర్లక్ష్యం**

జిల్లాలోని పుణ్యక్షేత్రంలో ఒకటైన పాలకుర్తి మండలం వల్మీడీ గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదిన పురస్కరించుకొని భక్తులు ఉత్తర ద్వారం దర్శన కోసం తరలి వస్తారు. అయితే తగినంత మేరకు ఆలయ అధికారులు ప్రచారంలో అలసత్వం వహించినట్లు పలువురు భక్తులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. మరో భద్రాదిగా పేరుపొందిన ఈ పుణ్యక్షేత్రం.





# కాంగ్రెస్ తిరుగుబాటు సర్పంచులను బీఆర్ఎస్ ఖాతాలో వేసుకోవడం హాస్యాస్పదం

- **మోసపూరిత రాజకీయాలను మానుకోవాలి**
- **అబద్దాలకు కేరాఫ్ బి ఆర్ ఎస్**
- **ప్రజలను మోసం చేస్తేనే 2023లో ఇంటికి పంపారు**
- **అభివృద్ధి, సంక్షేమ పథకాలను జీర్ణించుకోలేకనే దిగజారుడు విమర్శలు**
- **బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఇటీవలే జరిగిన గ్రామపంచాయతీ మొదటి, రెండో, మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగుబాటు అభ్యర్థులు సర్పంచులుగా విజయం సాధిస్తే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బిఆర్ఎస్ ఖాతాలో వేసుకోవడం హాస్యాస్పదమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ విమర్శించారు. సోమవారం జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ వాంకుడోత్ నరేందర్ పవార్ లతో కలిసి రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ల సహకారంతో ప్రజా ప్రభుత్వం పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి జీర్ణించుకోలేకనే దిగజారుడు విమర్శలకు రాజకీయాలకు పాల్పడుచున్నారని ఆరోపించారు. మోసపూరిత రాజకీయాలను మానుకొని విలువలతో కూడిన రాజకీయాలు చేయడం నేర్చుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువ ఉంటుందని అన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో గల మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలో కాంగ్రెస్ తిరుగుబాటు అభ్యర్థులు విజయం సాధించారని, కాంగ్రెస్ తిరుగుబాటు అభ్యర్థుల విజయాన్ని బిఆర్ఎస్ పార్టీ విజయంగా భావించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని తెలిపారు.

కాంగ్రెస్ తిరుగుబాటు అభ్యర్థులతో, నాయకులతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కుమ్మక్కై చీకటి ఒప్పందంతో కాంగ్రెస్ తిరుగుబాటు సర్పంచులు గా విజయం సాధించారని విమర్శించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో దోస్తీ చేసిన కాంగ్రెస్ తిరుగుబాటు అభ్యర్థులను ప్రోత్సహించిన నాయకుల బండారం సర్పంచ్ ఎన్నికల తర్వాత బయట పడిందని తెలిపారు. మాజీ మంత్రి దయాకర్ రావు, కాంగ్రెస్ తిరుగుబాటు అభ్యర్థులను ప్రోత్సహించిన నాయకుల మాయ మాటలను నమ్మే పరిస్థితిలో తొరూరు మండలం తో పాటు నియోజకవర్గ మండల ప్రజలు లేరని స్పష్టం చేశారు. అబద్దాలకు కేరాఫ్ బి ఆర్ ఎస్ పార్టీ అని ఆరోపించారు. ప్రజలను మోసం చేసి, అబద్దాలను నిజం చేయాలని ప్రయత్నించినప్పటికీ 2023 శాసనసభ ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించి ఇంటికి పంపించారని విమర్శించారు. అయినప్పటికీ తీరు మారలేదని అన్నారు. స్థానిక సంస్థలు వ్యక్తిగతానికి దోహదపడతాయని, రాబోవు ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో ఎవరి తడాఖా ఏంటో చూసుకుందామని స్పష్టం చేశారు. పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు 165 మంది విజయం సాధించారని, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా అవతరించిందని స్పష్టం చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, 2023 శాసనసభ ఎన్నికలతో నియోజకవర్గ ప్రజలకు విముక్తి కలిగిందని తెలిపారు. దిగజారుడు రాజకీయాలకు స్వస్తి పలికి విలువలతో కూడిన రాజకీయాలను రాబోవు తరాలకు అందించేందుకు, స్ఫూర్తిగా ఉండేందుకు ముందుకు సాగాలని బిఆర్ఎస్ నాయకులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎండి మదర్, సర్పంచులు కారుబోతుల శ్రీనివాస్ గౌడ్, గాదరి కుమారస్వామి, ముసుకు సుధాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ పశులాది యాకయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాదాసు హరీష్ గౌడ్, సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి సలీం లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## చర్చి గుడి పండుగ వేడుకల్లో ఎర్రబెల్లి

**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** క్రిస్మస్ పండుగ తర్వాత కడవెండి గ్రామంలో చర్చి వారి ఆనవాయితీ ప్రకారం జరిగే "క్రైస్తవ తీరుకుటుంబ గుడి" పండుగ సందర్భంగా ఈ వేడుకకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ప్రభువు ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే వివాహ వార్షికోత్సవం

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గం లోని కొడకండ్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి పెళ్లి రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలను పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, సీనియర్ నాయకులు కీసర సునీల్ రెడ్డి, పసునూరి మధుసూదన్, కొడకండ్ల సర్పంచ్ దూలం మమతా సతీష్, టౌన్ అధ్యక్షులు మసురం రవిందర్, Amc డైరెక్టర్లు వలబోజు రమేష్, బత్తుల వెంకన్న, నా రెడ్డి వెంకట్ రెడ్డి , రామన్నగూడెం సర్పంచ్ యాక్ బు నాయక్, జిట్టబోయిన సోమన్న, వార్డు మెంబర్ వంశీ, సీనియర్ నాయకులు కడారి శివరాములు, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో..**

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రాజా రామ్ మోహన్ రెడ్డి పెళ్లి రోజు సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు.



## మహా పడి పూజలో మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి వాణి, తొర్రూరు:** పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ పట్టణ కేంద్రంలో కమల్ గురుస్వామి 18వ శబరి యాత్ర లో భాగంగా బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో "మహా పడిపూజ" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, NRI ఎర్రం రెడ్డి తిరుపతిరెడ్డి తిరుపతిరెడ్డి, అయ్యప్ప స్వామివారి సేవలో పాల్గొనీ స్వామి వారి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341